జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం

## నిజామాబాద్

ఆదివారం.15, సెప్టెంబర్ 2024 3 పేజీలు


ప్రసన్నాంజనేయ స్వామి అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో

## ఘనంగా అన్న ప్రసాదం



3లో..



3లో..

## హాస్టల్, రెసిడెన్షియల్ స్కూళ్ళను

# తనిఖీ చేసిన కలెక్టర్



ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో: నిజామాబాద్ నగరంలోని వినాయకనగర్ లో గల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని, మోపాల్ మండలం కంజరలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, టాయిలెట్స్, ఆఫీస్, స్టాఫ్ రూమ్ లు తదితర వాటిని పరిశీలించారు.

నిర్వహణ తీరుపై సంతృప్తి వెలిబుచ్చిన జిల్లా పాలనాధికారి

## కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోనే కార్మిక సంక్షేమ బోర్డు పథకాలు కొనసాగాలి



3లో..

బోధన్ రూరల్,ప్రజాజ్యోతి, సెప్టెంబర్ 14 : కార్మిక సంక్షేమ బోర్డు పథకాల అమలు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోనే కొనసాగాలని తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ సంఘం ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు బి.మల్లేష్ డిమాండ్ చేశారు.శనివారం నాడు బోధన్ మండలం ఊట్ పల్లి గ్రామంలో ఐ ఎఫ్ టి యూ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బి.మల్లేష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో గల కేంద్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమ బోర్డు పథకాల అమలును ఓపెన్ టెండర్ల ద్వారా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పే కుట్రలకు తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. భవన,ఇతర నిర్మాణ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు నష్టం చేసే చర్యలకు కేంద్ర ప్రభుత్వం పూను కుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## 16 వ తారీకు తాసిల్దార్ కార్యాలయం ముందు కమ్మర్పల్లి మండల రైతు జేఏసీ నిరసన కార్యక్రమం

### కమ్మర్పల్లి మండల రైతు జేఏసీ సమావేశం

**ఆర్మూర్ సెప్టెంబర్ 14(ప్రజాజ్యోతి)**

కమ్మర్పల్లి మండల కేంద్రంలో ఆర్మూర్ రైతు జేఏసీ పిలుపుమేరకు కమ్మర్పల్లి మండల రైతు జేఏసీ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ16 వ తేదీ సోమవారము నాడు తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టాలని మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఉదయం 11 గంటల వరకు పెద్ద ఎత్తున రైతులు తరలి రావాలని రెండు లక్షల రుణమాఫీ, రూ,7500/- రైతు భరోసా, వరి పంటకు రూ, 500/- బోనస్ హామీల అమలుకై ఈ ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని పార్టీలకు అతీతంగా రైతులందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమ్మర్పల్లి మండల రైతు జేఏసీనాయకులు ఈ సందర్భంగా తెలిపారు, కార్యక్రమంలో గడ్డం నర్సారెడ్డి, సార సురేష్,రేగుంట దేవేందర్,బద్దం రాజేశ్వర్, రేంజర్ల మహేందర్,కొత్తపల్లి రఘు, నల్ల




మోహన్ రెడ్డి, ఉట్నూరు బాలయ్య, మలకన్నగారి రాజన్న, కొమ్ముల రాజన్న, బషీర్ అశోక్, సంత పెద్ద రాజేశ్వర్, బద్దం రాజశేఖర్ మండల రైతు జేఏసీనాయకులు పాల్గొన్నారు.

## పోచారం శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బోధన్ ఎమ్మెల్యే

**బోధన్ రూరల్, ప్రజాజ్యోతి,సెప్టెంబర్ 14 :**



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహా దారులుగా పదవి బాధ్యతలు చేపట్టిన మాజీ శాసన సభాపతి,మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డిని శనివారం వ్యవసాయ కమీషనర్ కార్యాలయం నాంపల్లి హైదారాబాద్ నందు మాజీ మంత్రి,బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను సన్మానించారు. ఆయన వెంట బోధన్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిల్లా రామ్మోహన్ రావ్ తదితరులు ఉన్నారు.

## సీనియర్ జర్నలిస్టు అంజాగౌడ్ సేవలు మరువలేనివి







**6వ వర్ధంతి సందర్భంగా అన్నదానం, పండ్ల పంపిణీ**

**తండ్రి మార్గంలో జర్నలిస్టు వృత్తి లో కొనసాగుతున్న తనయుడు కిషోర్ గౌడ్**

**నిజామాబాద్ సెప్టెంబర్ 14(ప్రజాజ్యోతి)**

సీనియర్ జర్నలిస్టు అంజాగౌడ్ సేవలు మరువలేనివని మాజీ న్యాయమూర్తి భరత్ నగేష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మారుతినగర్ లో స్నేహ సొసైటీలో అంజాగౌడ్ 6వ వర్ధంతి సందర్భంగా ఆయన తనయుడు కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్నేహ సొసైటీలోని వికలాంగ,మానసిక విద్యార్థులకు బిస్కెట్లు,పండ్లు పంపిణీ చేశారు. అలాగే నగరంలోని వలస కూలీలకు ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ న్యాయమూర్తి భరత్ నగేష్ మాట్లాడుతూ అంజాగౌడ్ జర్నలిజంలో గ్రామీణ స్థాయి రిపోర్ట్ నుంచి జిల్లా స్థాయి రిపోర్టర్ గా ఎదిగారన్నారు. ఎన్నో అవినీతి,అక్రమాలను వెలికి తీసి తన వంతు సమాజానికి సేవ చేశారన్నారు. పేద ప్రజల సమస్యలను ప్రభుత్వం,అధికారుల దృష్టికి తీసుకువెళ్లడానికి నిత్యం కృషి చేశారన్నారు. తండ్రి బాటలోనే తనయుడు కిషోర్ గౌడ్ జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతున్నారు. ఈ కార్యక్రమంలో మజ్హర్, యువజన నాయకులు బిలేందర్ సింగ్ విజయ్ కుమార్ ,నరేందర్ గౌడ్, సాయి శ్యామ్ . తదితరులు పాల్గొన్నారు






## బాల్కొండ లో బాలుడి దారుణ హత్య

**నాలుగు రోజుల క్రితం చిట్టాపూర్ లో అదృశ్యమైన బాలుడు**

**బాల్కొండ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు**

**పోలీసులకు సమాచారం అందించిన స్థానికులు**

**కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**ఆర్మూర్ సెప్టెంబర్ 14(ప్రజాజ్యోతి)**




బాల్కొండ మండల కేంద్రంలో దారుణ హత్య జరిగింది. నాలుగు రోజుల క్రితం చిట్టాపూర్లో మిస్సయిన బాలుడి హత్య కలకలం రేపుతుంది, గత నాలుగు రోజుల క్రితం మిస్సింగ్ అయిన బాలుడు కథ విషాదంతమైంది, బాల్కొండ లోని పురాతన ఖిల్లా వద్ద కచ్చు రాకేష్(12) దారుణ హత్యకు గురయ్యాడు,బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన కచ్చు భాను లస్యయ్య ల కుమారుడైన రాకేష్ నాలుగు రోజుల క్రితం మిస్సింగ్ అయ్యాడు, బాలుడి ఆచూకీ లభించకపోవడంతో బాల్కొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు, శనివారం ఉదయం బాలుడి మృతదేహం ఉందని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో ఈ విషయం వెలుగుచూసింది. ఘటన స్థలాన్ని సిఐ శ్రీధర్ రెడ్డి ఎస్సై నరేష్ లు పరిశీలించారు, డాగ్స్ స్కాడ్ ను రప్పించి పరిశోధన ప్రారంభించారు.

## ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత

### ప్రెస్ క్లబ్ లో వైభవంగా భజన సంకీర్తనలు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో్ :** ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని మేఘన సుబేదార్, రాజ్ కుమార్ సుబేదార్, భజన బృందం తెలి పారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్







గణేష్ మండలి లో భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైట్ల సుబ్బారావు, అవి నాష్, భాస్కర్ (న్యాయవాది) మేఘన సుబేదార్, రాజ్ కుమార్ సుబేదార్, సంతోష్ సుబేదార్, సునీల్, అశోక్, దత్తు, శివ (లడ్డు)భజన బృంద సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భక్తి పారవశ్యంతో ఆలపించిన పాటలతో ప్రెస్ క్లబ్ ప్రాంతమంతా ఒక ఆధ్యాత్మిక వాతా వరణం నెలకొంది. భక్తిశ్రద్ధలతో విగ్నేశ్వ రుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భజన బృందం సభ్యులను ప్రెస్ క్లబ్, ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరిం చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ ఉత్సవ కమిటీ సభ్యులు జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నారాయణ పాఠశాలలో క్యాబినెట్ ఇన్ స్టాలేషన్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ :** నగరంలోని నారాయణ పాఠశాలలో క్యాబినెట్ ఇన్ స్టాలేషన్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. పాఠశాలలో హెడ్ గర్ల్, హెడ్ బాయ్ లుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి నారాయణ పాఠశాలల జీఎం గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హెడ్ బాయ్ గా సాయి స్మరణ్, హెడ్ గర్ల్ పౌర్ణమి రాథోడ్ , డిప్యూటీ హెడ్ బాయ్ రితేష్ (8వ తరగతి), డిప్యూటీ హెడ్ గర్ల్ హిమాని (8వ తరగతి), హెడ్ బాయ్ అద్విత్ (5వ తరగతి), హెడ్ గర్ల్ డి.వైష్ణవి (5వ తరగతి)లకు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శివాజీ పటేల్, జోనల్ కోఆర్డినేటర్లు మహేష్, కల్పన, ప్రిన్సిపాల్ జ్యోత్స్న, ఎడి అరుణ్, వీసీలు అక్షిత, అనిలా తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోనే కార్మిక సంక్షేమ బోర్డు పథకాలు కొనసాగాలి

**బోధన్ రూరల్,ప్రజాజ్యోతి, సెప్టెంబర్ 14 :**
కార్మిక సంక్షేమ బోర్డు పథకాల అమలు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోనే కొనసాగాలని తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ సంఘం ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు బి.మల్లేష్ డిమాండ్ చేశారు.శనివారం నాడు బోధన్ మండలం ఊట్ పల్లి గ్రామంలో ఐ ఎఫ్ టి యూ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బి.మల్లేష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో గల కేంద్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమ బోర్డు పథకాల అమలును ఓపెన్ టెండర్ల ద్వారా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పే కుట్రలకు తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. భవన,ఇతర నిర్మాణ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు నష్టం చేసే చర్యలకు కేంద్ర ప్రభుత్వం పూనుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా లేబర్ కార్డులను పొందిన కార్మికులకు ప్రమాదవశాత్తు మరణిస్తే ఆరు లక్షల రూపాయలు,సహజంగా మృతి చెందితే లక్ష 30 వేల రూపాయలు, ఆడపిల్లల పెండ్లిలకు పెళ్లి కానుక క్రింద 30 వేల రూపాయలు, ఆడపిల్లల కాన్పులకు 30 వేల రూపాయలు చెల్లిస్తున్నారని,ఈ చెల్లింపులకు గాను కార్మికులు నిర్మిస్తున్న ఇండ్లు, భవనాలు మరియు ఇతర నిర్మాణాల నుండి సెస్స్ రూపంలో వసూలు చేసినటువంటి వాటి నుండే ఇస్తారని వివరించారు.ఈ విధానానికి స్వస్తి పలికి ఓపెన్ టెండర్ల ద్వారా ప్రైవేట్



ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పే కుట్రలకు పూనుకుంటున్నారని ఆరోపించారు.ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పుకోవాలని చూస్తున్నదని తద్వారా ప్రైవేట్ కంపెనీలకు లాభాలను కట్టబెట్టే ప్రయత్నాలను చేస్తున్నదని ఈ చర్యల వల్ల కార్మికులకు నష్టం వాటిల్లుతుందని ఆయన మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం ఈ చర్యలను వెంటనే మానుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు నాయకులు ఇర్షద్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు జయరాజు,ఇస్మాయిల్,రాజు కార్మికులు పాల్గొన్నారు.

# హాస్టల్, రెసిడెన్షియల్ స్కూళ్లను తనిఖీ చేసిన కలెక్టర్





**నిర్వహణ తీరుపై సంతృప్తి వెలిబుచ్చిన జిల్లా పాలనాధికారి**

**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:** నిజామాబాద్ నగరంలోని వినాయకనగర్ లో గల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని, మోపాల్ మండలం కంజరలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, టాయిలెట్స్, ఆఫీస్, స్టాఫ్ రూమ్ లు తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. బోధనా సిబ్బంది హాజరును, సీ.సీ కెమెరాల పనితీరును పరిశీలించారు. విద్యార్థులను పలుకరించి వారికి అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, రోజువారీ దినచర్య గురించి ఆరా తీశారు. జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్ ఆవరణలో నూతనంగా నిర్మించిన భవన సముదాయం, డార్మెటరీని సందర్శించారు. హాస్టల్, రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్వహణ సజావుగా ఉండడం, పరిసరాలు పరిశుభ్రంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకనూ ఏమైనా మౌలిక సదుపాయాలు అవసరం ఉన్నాయా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. సరిపడా సిబ్బంది, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, నీటి వసతి వంటి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అయితే వినాయకనగర్ సంక్షేమ వసతి గృహానికి చెందిన విద్యార్థినులు అనునిత్యం బోర్గం(పి) పాఠశాలకు వెళ్లి వచ్చేందుకు రవాణా వసతి లేక ఇబ్బందులు పడుతున్నారని, బడి వేళల్లో ఉదయం, సాయంత్రం పూట బస్సు సదుపాయం కల్పించాలని హాస్టల్ నిర్వాహకులు కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కలెక్టర్ వెంట జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారిణి నిర్మల, సహాయ సంక్షేమ అధికారి భూమయ్య, మోపాల్ ఎంపీడీఓ రాములు తదితరులు ఉన్నారు.

# ప్రసన్నాంజనేయ స్వామి అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అన్న ప్రసాదం






**ఆర్మూర్ సెప్టెంబర్14( ప్రజాజ్యోతి )**
ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలో ఏడవవార్డుతిరుమల కాలనీలో ప్రసన్నాంజనేయ స్వామి అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్థానిక వేద పండితులు నంబి నరేష్ ఆధ్వర్యంలో గణపతి మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి సత్యనారాయణ వ్రతమునిర్వహించారు, అనంతరం సరస్వతి నగర్ వాసులకు, తిరుమల కాలనీ వాసులకు భారీ ఎత్తున అన్నప్రసాదము అందజేశారు,కార్యక్రమంలో ప్రసన్న ఆంజనేయస్వామి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రుద్ర మధుసూదన్,ఉపాధ్యక్షుడు కుంటాల గంగాధర్,కోశాధికారి, సలహాదారులు సభ్యులు మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## భీంగల్ ఆర్యవైశ్య మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బైరయ్య





**ఆర్మూర్ సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి):** భీంగల్ మండల కేంద్రంలో వాసవి మాత మందిరంలో భీమ్గల్ మండల అధ్యక్షుడిగా బైరయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఆర్యవైశ్య కార్యవర్గ సభ్యులు పూల సుధాకర్, మహంకాళి విజయ్, లక్ష్మయ్య లు ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నారు, అనంతరం పట్టణకార్యవర్గ ప్రెసిడెంట్ పత్తి రామ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు, మహిళా విభాగం టౌన్ అధ్యక్షురాలు పల్లికొండ మౌనిక ప్రమాణ స్వీకారం చేశారు, కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు మహిళలు పాల్గొన్నారు..

## తాగునీటి ఎద్దడిని తీర్చిన మాజీ సర్పంచ్



**బోధన్ ప్రతినిధి సెప్టెంబర్ 14(ప్రజాజ్యోతి):**రెంజల్ మండలం సాటాపూర్ గ్రామంలోని వడ్డెర కాలనీలో నీటి ఎద్దడిని గ్రహించిన మాజీ సర్పంచ్ ఏకార్ పాషా తన సొంత డబ్బులతో బోరు బావిని తవ్వించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సర్పంచ్ గా పనిచేసినప్పుడు నీటి ఎద్దడి రాకుండా చూసుకున్నానని, ప్రస్తుతం నీటి ఎద్దడి ఉందని కాలనీవాసులు చెప్పడంతో బోరు వేయించానని ఈ సందర్భంగా తెలియజేశారు. బోరు వేయించిన సందర్భంగా కాలని వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కుర్మా సాయిలు, ఈశ్వర్, రఫిక్ ఖాన్, నరేష్, అర్జున్, గంగాధర్, భీమా, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ షాప్ లో చోరి

**ప్రజా జ్యోతి, నిజామాబాద్ ప్రతినిధి :**
నిజామాబాద్ నగరంలోని 3వ టౌన్ పరిధిలో గల హమాల్ వాడిలోని మెడికల్ షాప్ లో చోరి జరిగింది. ఈ సంఘటన శనివారం ఉదయం వెలుగు చూసింది. హమాల్ వాడిలోని గజానన్ మెడికల్ షాప్ యజమాని సంతోష్ కుమార్ శుక్రవారం రాత్రి తాళం వేసి వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి చోరికి పాల్పడ్డారు. మెడికల్ షాప్ లోని కౌంటర్ లో గల రూ.1,18,000 నగదును ఎత్తుకెళ్లారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలో ఓ వ్యక్తి చోరికి పాల్పడినట్లు కనబడుతుంది. ఈ మేరకు మూడవ టౌన్ ఎస్సై మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటన స్థలాన్ని క్లూస్ టీం వచ్చి వివరాలు సేకరించారు.